ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646






నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 24-11-2025 పేజీలు : 9




5లో

# సిరికొండ మండలంలో రబీ వరి నాట్లు ప్రారంభం



## మాస్టర్ అథ్లెటిక్స్ రన్నింగ్ పోటీ విజేతలు

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 22. (ప్రజాజ్యోతి) : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో కామారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 10 కిలోమీటర్ల పరుగు పందెంలో 45-50 వయసు కేటగిరీలో గెరిగంటి తరువాయి 9లో

## నగేష్ రెడ్డిని సన్మానించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

6లో





## ఎమ్మెల్యే ఆదేశంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను
# పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ రూరల్: నవంబర్, 23 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలో ఆదివారం సీఎంఆర్ఎఫ్ నిధుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు, అత్యవసర వైద్య అవసరాలకు సకాలంలో సహాయం అందించేందుకు ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ప్రత్యేకంగా స్పందించారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామానికి చేరుకున్న స్థానిక కాంగ్రెస్ నేతలు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పిట్ల సుజాతకు రూ. 43,500, రాజన్నకు రూ. 10,000, కర్ణ మంజులకు రూ. 8,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అధికారికంగా పంపిణీ చేశారు. ఈ సహాయంతో తమ కుటుంబాలకు పెద్దగా ఉపశమనం లభిస్తోందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వైద్య ఖర్చుల భారం తగ్గించడంలో ఈ సాయం కీలకమని వారు తెలిపారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు—

"ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలపై వెంటనే స్పందిస్తారు. సీఎంఆర్ఎఫ్ సహాయం నిజంగా పేదలకు జీవనాధారంగా మారుతోంది. ప్రతి అర్హుడికి ప్రభుత్వం, ఎమ్మెల్యే స్థాయి నుంచి సహాయం అందించేలా పార్టీ శ్రమిస్తోంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కిషన్ కేత్ అధ్యక్షుడు గాదరి నర్సారెడ్డి, నాయకులు నర్సింగ్ రావు రాములు, సురేందర్, గంగారెడ్డి, శేఖర్, సాయిరెడ్డి, శ్రీనివాస్, శివయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు కూడా భారీ సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం శాంతియుతంగా, అందరి సహకారంతో విజయవంతంగా పూర్తయిందని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుతూ, అవసరమైన వారికి మరింత సహాయం అందించేందుకు ప్రయత్నాలు కొనసాగుతాయని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు.



# ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన
# ఏపిఎం సువర్ణ, కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ రూరల్, నవంబర్ 23 (ప్రజాజ్యోతి) : సిరికొండ మండల కేంద్రంతోపాటు చిన్నవాల్గోట్ గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళా సంఘాల నాయకులు భారీ ఎత్తున హాజరయ్యారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా ఈ చీరలు అందజేస్తున్నామని ఏపీఎం సువర్ణ మేడం తెలిపారు. సిరికొండ మండలానికి 11340 చీరలు వచ్చాయని 9000 చీరలు ఆరు మీటర్లవి, 200340 చీరలు తొమ్మిది మీటర్ల వి వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని దృఢ సంకల్పంతో ఆడవాళ్లకు అందిస్తున్న ఇందిరమ్మ చీరలకు మండల మహిళా సంఘాల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 18 సంవత్సరాల నిండిన మహిళలందరికీ డ్వాక్రా గ్రూప్ మహిళలకు ఇందిరమ్మ చీరలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాట్లాడిన స్థానిక ప్రజాప్రతినిధులు, చిన్న వాల్గొట్ గ్రామ శాఖ అధ్యక్షుడు రోండ్ల గోవర్ధన్ మాట్లాడుతూ—"ఈసారి కేవలం మహిళా సంఘాలకే కాకుండా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందజేయాలని నిర్ణయించాం. గ్రామంలోని ఒక్క మహిళ కూడా మినహాయింపు కాకుండా అందరికీ అందేలా చర్యలు చేపట్టాం" అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చేస్తున్న



అభివృద్ధి పనులను చూసి రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎమ్మెల్యే నిలబెట్టిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని గ్రామాలను అభివృద్ధిలో నడిపించాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. మండలంలో పైలట్ ప్రాజెక్టుగా చిన్న వాల్గోట్ ను ఇందిరమ్మ ఇండ్లకు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ నాయకుడు దేగం సాయి అన్న మాట్లాడుతూ.. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మహిళలకు ఇచ్చిన చీరలు నాసిక రకం 50 నుండి 100 రూపాయల లోపు చీరలను ఇచ్చారని సంవత్సరానికి 18,000 కోట్ల రూపాయలు వృధా చేశారని అన్నారు. ఇందిరమ్మ చీరలు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆధ్వర్యంలో మహిళా స్వశక్తి ద్వారా పంపిణీ కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబిసి జనరల్ సెక్రెటరీ గ్యామ శోభన్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ చీరలు అందరికీ ఇస్తామని ఎవరు బాధపడవద్దని ఏదైనా ఎవరికైనా రాకపోతే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అందరికీ అందేలా చూస్తామని శోభన్ అన్నారు. చీరలు పొందడానికి మహిళలు భారీగా తరలివచ్చారు. గ్రామంలో పండగంతా వాతావరణం నెలకొంది.

లబ్ధిదారులు ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలపై సంతోషం వ్యక్తం చేశారు. "ప్రతి ఏడాది ఇలా గుర్తుపట్టుకుని మన కోసం చీరలు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది" అని పలువురు మహిళలు తెలిపారు. ఇందిర మహిళ కమిటీ సభ్యురాలు మాధ స్రవంతి మాట్లాడుతూ.. మహిళలకు అందిస్తున్న ఇందిరమ్మ చీరలు చాలా బాగా ఉన్నాయి మహిళలపై చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి మహిళల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం సువర్ణ, సీసీలు రాజేందర్, సత్యానంద్, సిహెచ్ సరూప, సునీత, మహిళ అధ్యక్షురాలు మారుపాక ఉపాధ్యక్షురాలు ముస్కు మాధవి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేంగం సాయన్న, ఓబీసీ జనరల్ సెక్రెటరీ గ్యామ శోభన్, మైనార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అసిఫ్, మండల యూత్ ఉపాధ్యక్షుడు మొట్టల రామ్, చిన్న వాల్గోట్ గ్రామ శాఖ అధ్యక్షుడు రోండ్ల గోవర్ధన్, సాయి రెడ్డి భూషణ్, కాంగ్రెస్ నాయకులు మహిళ సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా బృందాలు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా నిర్వహించారు.



# రోడ్డు ప్రమాదం లో ఇద్దరికి తీవ్ర గాయాలు

కమ్మర్ పల్లి నవంబర్ 23, ప్రజా జ్యోతి : కమ్మర్ పల్లి మండల కేంద్రం లో ని బ్రాహ్మగారి గుట్ట వద్ద ఆదివారం రోజున రోడ్డు ప్రమాదం లో ఇరువురికి తీవ్ర గాయాలు ఐయ్యాయి. వివరాలు ఇలా వున్నాయి. కోరుట్ల గ్రామానికి చెందిన హైధర్ వయసు 28,, గణేష్ వయసు 60 లకు గాయాలు కాగా వారిని 108 అంబులెన్సు లో మెట్టుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లినట్లు ఈఎంటీ అరుణ్ కుమార్, ఫైలెట్ రాజు కుమార్ లు తెలిపారు.



# రేవంత్ రెడ్డి ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ

నిజామాబాద్ రూరల్: నవంబర్, 23 (ప్రజా జ్యోతి) : రేవంత్ రెడ్డి ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ. మోపాల్ మండలం కులాస్పూర్ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిఆర్డిఏ మహిళ సంఘాల ద్వారా ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ చీరలను కులాస్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ అమీద్, దిలావర్ హుస్సేన్, ఆకుతోట రమేష్, ఆకుతోట సాయన్న, ఇందూరు గంగన్న, భూమన్న, చెన్నూరు గంగారెడ్డి, మహిళలు, మహిళ సంఘాలు, సంఘ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# గడ్కోల్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన ఏఎంసి డైరెక్టర్ సంపత్ రెడ్డి



నిజామాబాద్ రూరల్: నవంబర్, 23 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై చీరలు అందుకుంటూ పండగంతా వాతావరణాన్ని సృష్టించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ చర్యల్లో భాగంగా ప్రతి అర్హ మహిళకు చీరలు అందేలా చర్యలు తీసుకున్నామని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఎంసి డైరెక్టర్ సంపత్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు మహిళలకు స్వయంగా ఇందిరమ్మ చీరలను అందజేశారు. పేద కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరేటట్లు తమ వంతు బాధ్యతగా పనిచేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ "ఇందిరమ్మ చీరలు, పేద మహిళలకు ఇది ఎంతో ఉపయోగకరమైన బహుమతి. ఇంటింటికీ చేరేలా, ఎవరూ మినహాయింపు కాకుండా చీరలు పంపిణీ చేస్తున్నాం" అని అన్నారు.కార్యక్రమంలో కమ్మర్పల్లి ఏఎంసీ డైరెక్టర్ సంపత్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మగ్దూం, ఐకెపి సీసీ, తలారి హేమంత్, గ్రామ సభ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఇందిరమ్మ చీరల పంపిణీ

మాక్లూర్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి) : మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందని, మాజీ సొసైటీ చైర్మన్ బురోళ్ల అశోక్ అన్నారు. ఆదివారం ముల్లంగి గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటివి మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నారని, వారి అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఐకెపి ఇన్చార్జ్, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మాజీ మండల పార్టీ ప్రెసిడెంట్ నీరడి సాయన్న మృతి



కమ్మర్ పల్లి, నవంబర్ 23 , ప్రజా జ్యోతి : కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలో టిడిపి,బీజేపీ శ్రేణుల్లో తీవ్ర విషాదం నెలకొంది. మండల టిడిపి పార్టీ మాజీ అధ్యక్షుడు నిరడి సాయన్న (55) కిడ్నీ వ్యాధితో కొంతకాలంగా చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం కన్నుమూశారు. తెలంగాణ ప్రభుత్వం తర్వాత టీడీపీ నుండి బీజేపీ లోకి చేరారు. పార్టీలో క్రమశిక్షణ,కార్యకర్తల మధ్య ఐక్యత,గ్రామస్థాయిలో నడిచే సమస్యల పరిష్కారంలో ముందుండే నేతగా సాయన్న ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. గత కొన్ని నెలలుగా కిడ్నీల సమస్య తీవ్రరూపం దాల్చడంతో తరచూ వైద్యం పొందుతున్నప్పటికీ ఆరోగ్యం కుదురుకోక చివరకు మృతి చెందారు. సాయన్న మరణంతో టిడిపి, బీజేపీ శ్రేణుల్లో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది. మండలంలో పార్టీకి ఆయన సేవలు అపూర్వమని స్థానిక నాయకులు వేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు ఆయన ఇంటి వద్దకు చేరుకొని నివాళులర్పించారు. నాయకుని మరణంతో టిడిపికి, బీజేపీ కి పెద్ద లోటు ఏర్పడిందని స్థానిక గ్రామ ప్రజలు తెలిపారు.

# ఎర్గట్ల మండల వ్యాప్తంగా ఇందిరమ్మ చీరల పంపిణీ



మోర్తాడ్ నవంబర్ 23(ప్రజా జ్యోతి) : ఎర్గట్ల మండలంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శివన్నోళ్ళ శివకుమార్ తాళ్ళరాపూర్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవరెడ్డి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం లాంచనంగా ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ మహిళా సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని అందులో భాగంగా నాణ్యమైన చీరలను ప్రస్తుతం పంపిణీ చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి రవికుమార్ వివోఏలు గ్రామ సమాఖ్య ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమం

ఇందల్వాయి, నవంబర్ 23,( ప్రజా జ్యోతి న్యూస్): నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ భూపతి రెడ్డి గారి ఆదేశాల మేరకు ఇందిర మహిళా శక్తి నారి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఇందల్వాయి, మండల కేంద్రంలోని డొంకల్ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యూత్ ఉపాధ్యక్షులు రోహిత్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరాన్ని నిలబెట్టే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. మహిళలందరూ ఉత్సాహంగా చీరలు తీసుకొని ఆనందిస్తురాని ఆయన తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు







# కదం తొక్కిన జై భీమ్ జై భీమ్ నినాదం

* హలో మాల చలో హైదరాబాద్
* రణభేరికి సభకు భారీగా తరలినా మాల మండల నాయకులు

ఇందల్వాయి, నవంబర్ 23,(ప్రజా జ్యోతి న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా మాలల హక్కుల కొరకు హైదరాబాదులో నిర్వహించనున్న మాలల రణభేరి కి ఇందల్వాయి మండల మాల సంఘం అధ్యక్షుడు నీరడి గంగాధర్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కు అధిక సంఖ్యలో బయలుదేరిన మాల నాయకులు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా హైదరాబాదులో జరగనున్న మాల రణభేరి కార్యక్రమానికి ఇందల్వాయి మండల మాల నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరినట్లు అయన ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా రోస్టర్ విధానాన్ని మార్చు చేయాలని చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ప్రస్తుత జనాభా కనుగుణంగా ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని వెంటనే అమలు చేయాలని మాల మేధావులు తలపెట్టిన రణభేరి మహాసభను విజయవంతం చేయాలని తరలి వెళ్లినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మాలలకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మాలల సంఘం తరఫున ఐక్య కార్యాచరణ ప్రకటించి తమ యొక్క హక్కుల కొరకు పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తమ హక్కుల సాధన కొరకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాశం నర్సింలు, బొక్క గంగాధర్, తొగరి నర్సయ్య, తుమ్మల నరేష్, చెక్ పవర్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ

* కోటి మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఇందల్వాయి,(ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్. 23 : ఇందల్వాయి మండల కేంద్రంలోని గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరు నవీన్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా శక్తి చీరల పంపిణీ నిర్వహించారు.చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల





పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు హాజరయ్యారు.అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా శక్తి చీరలను మహిళా మణులకు ఇవ్వడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి చీరలు పంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృఢ సంకల్పంతో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.మొదటి విడతగా 65 లక్షల మహిళలకు చీరల పంపిణీ చేయడం జరుగుతుందని,అలాగే రెండవ విడతలో 35 లక్షల చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, జిల్లా నాయకులు సంతోష్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరి రవి,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ముడిగం శ్రీనివాస్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎరుకల ప్రసాద్,గట్టు గంగాధర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద వాల్గోట్ గ్రామంలో ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

నిజామాబాద్ రూరల్: నవంబర్, 23 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం నెలకొనగా, ఆలయం నిర్మాణం గ్రామ అభివృద్ధిలో మరో అడుగుగా నిలవనుందని సంఘ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి గ్రామ పురోహితుడు శ్రీనివాస్ కులకర్ణి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా బూమి పూజ ప్రారంభించి, శ్రీ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ఆలయ పనులు విజయవంతంగా పూర్తి కావాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సాగౌడ్ ప్రధాన అతిథిగా పాల్గొని, ఆలయ నిర్మాణం



కోసం సంఘం అనుసంధానంతో చేపడుతున్న పనులను వివరించారు. “గౌడ సంఘం ఐక్యంగా ముందుకు వస్తే గ్రామాభివృద్ధి, ధార్మిక కార్యకలాపాలు, సామాజిక సేవా కార్యక్రమాలు వేగంగా జరుగుతాయి” అని అన్నారు.సంఘ సభ్యులలో శ్రీకాంత్ గౌడ్, గంగా సాయి గౌడ్, రత్నాకర్ గౌడ్, సాగర్ గౌడ్, సతీష్ గౌడ్, శ్రావణ్ గౌడ్, జగదీష్ గౌడ్, నాగేష్ గౌడ్, గంగాధర్ గౌడ్, వెంకట్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించేందుకు సంఘస్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.గ్రామంలోని మహిళలు, యువకులు, పెద్దలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆలయ నిర్మాణంతో గ్రామంలో పవిత్రత, ఏకత్వం మరింత ప్రబలుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.



# జువ్వడి–తిప్పారం గ్రామాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ

గాంధారి నవంబర్ 23(ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని జువ్వడి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మహిళల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల యూత్ ఉపాధ్యక్షుడు వినయ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంతోష్, గ్రామ అధ్యక్షుడు భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.అదే రోజు మండలంలోని తిప్పారం గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు బిషన్ నాయక్, నాగరాజు, శ్రావణ్ కుమార్, వివో అధ్యక్షురాలు, వివోఏ మయూరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అభ్యున్నతికి ప్రాధాన్యం ఇస్తున్న
# ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

* రజిత యాదవ్

ఎడపల్లి నవంబర్ 23 (ప్రజాజ్యోతి) : ఎడపల్లి మహిళా సమాఖ్య భవనం ఆవరణంలో ఆదివారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రజిత ఎల్లయ్య యాదవ్, ఐకెపి ఏపీఎం రాజేందర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రజిత ఎల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా



రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తోందని పేర్కొన్నారు. సిరిసిల్లలో తయారైన ఈ చీరలను 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పార్టీ, కుల, మత భేదం లేకుండా అందజేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘం సభ్యులకు తొలి విడతగా పంపిణీ చేసిన తరువాత గ్రామ మహిళలకు కూడా విస్తృతంగా అందజేశారు. మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజా శ్రేయస్సు పథకాలు ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండలాధ్యక్షురాలు హేమలత, ఐకెపి సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కోటి మహిళలను కోటీశ్వరుడు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



ఇందల్వాయి (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 23 : ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారాం తాండగ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు మోజురాం నాయక్ దేవి నాయక్ ఆధ్వర్యంలో మహిళా శక్తి చీరల పంపిణీ నిర్వహించారు.చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ అధ్యక్షులు హాజరయ్యారు.అనంతరం గ్రామ అధ్యక్షులుపార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా శక్తి చీరలను మహిళా మణులకు ఇవ్వడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి చీరలు పంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృఢ సంకల్పంతో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.మొదటి విడతగా 65 లక్షల మహిళలకు చీరల పంపిణీ చేయడం జరుగుతుందని,అలాగే రెండవ విడతలో 35 లక్షల చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలోకోటిమహిళలనుకోటీశ్వరులను చేయాలని ప్రభుత్వం ముందుకు వెళ్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దేవి నాయక్ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, జిల్లాగ్రామ శాఖ అధ్యక్షులు దేవి నాయక్ భాస్కర్ నాయక్ మహిళా అధ్యక్షురాలు మాధవి . ముస్లిం సోదరిమణులు ఎల్లవా గ్రామ శాఖ అధ్యక్షులు సీపీ రాధిక ముస్లిం సోదరిమణులు మహిళా సంఘ అధ్యక్షులు మహిళలు పాల్గొన్నారు




## ఘనంగా సత్యసాయిబాబా
# శతవర్ష జయంతోత్సవం

ధర్పల్లిమండలం ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. సాయి సదన్ లోవంద రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. భజనలు, నగర సంకీర్తనలు, గ్రామ సేవలు, పల్లకి సేవ, వైద్య ఆరోగ్య శిబిరాలు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ధ్వజారోహణతో కార్యక్రమంతో ప్రారంభమై ఆధ్యాత్మిక ప్రసంగాలు బాలవికాస్ చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, మండల స్థాయిలో నిర్వహించిన కాలేజీ లెవెల్, స్కూల్ లెవెల్ స్టూడెంట్ లకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన స్టూడెంట్ లకు బహుమతులు అందించడం జరిగింది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న బాలవికాస్ చిన్నారులకు బహుమతుల ప్రధాన ఉత్సవం చేశారు అనంతరం స్వామివారి డోలాయను, గురుపూజ వంటి కార్యక్రమాలు రాత్రి వరకు కొనసాగాయి. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడంతో సుమారు 500 మంది వరకు భోజన ప్రసాదం స్వీకరించి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోశ్రీ సత్యసాయి సేవా సమితి జిల్లా,మండల ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

# సిరికొండ మండలంలో రబీ వరి నాట్లు ప్రారంభం

**ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం**

నిజామాబాద్ రూరల్: నవంబర్, 23 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండలంలో రబీ పంట సీజన్ ప్రారంభమైంది. చలి వాతావరణం పూర్తిగా స్థిరపడడంతో పాటు సాగునీటి అందుబాటులో మెరుగుపడటంతో, మండలంలోని ప్రతీ గ్రామం వ్యవసాయ క్షేత్రాల్లో చురుకుదనం కనిపిస్తోంది. పొలాల్లో రైతులకు, మట్టి వాసన, వరి మొలకల పచ్చదనం—ఈ సీజన్ రైతుల ఆశలను మరింత పెంచుతోంది.

*** గ్రామాలలో వ్యవసాయ సందడి**

చిన్న వాల్గోట్, పెద్ద వాల్గోట్, న్యావనంది, నర్సింగ్ పల్లి, హుస్సేన్ నగర్ తాళ్ల రామడ్గు గడ్కోల్, ముషీర్‌నగర్, పాకాల, కొండాపూర్, తాటిపల్లి, చీమన్ పల్లి, పందిమడుగు, కొండూర్, సిరికొండ వంటి అనేక గ్రామాల్లో రైతులు తెల్లవారుజాము నుంచే వరి నాట్ల పనిలో నిమగ్నమయ్యారు. మోటార్ శబ్దాలు, నీటి ప్రవాహం, నాట్లు నాటుతున్న ఝార్ఖండ్ ఛత్తీస్గఢ్ కలకత్తా బంగ్లా కూలీలు గ్రామాలలోని మహిళలు వాతావరణాన్ని పండగలా మార్చాయి.

**పంటపై రైతుల ఆశలు**

రైతులు మాట్లాడుతూ.. "ఈసారి వర్షాలు ఎక్కువగా పడి చెరువులు కుంటలు లోయలు ఏరులై పారాయి. ఇప్పటికీ వాగులు పారుతూ ఉన్నాయి భూగర్భ జలాలు పెరగడంతో, బోర్లు బాగానే నీరు



ఇస్తున్నాయి. రబీ సీజన్‌లో పంట ఖర్చులు కొంచెం ఎక్కువే అయినా, పంట ధరలు బాగుంటాయని ఆశిస్తున్నాం" అని తెలిపారు. వరికి ఎకరాకు ఎక్కువ నీరు అవసరం కావడంతో, మండలంలో నీటి నిర్వహణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

*** ఎరువులు—విత్తనాల సమస్యలు**

కొన్ని గ్రామాల్లో రైతులు ఎరువుల ధరలు అధికంగా ఉండడం, మార్కెట్‌లో సరైన నాణ్యత విత్తనాలు దొరకకపోవడం వంటి సమస్యలను కూడా వ్యక్తం చేస్తున్నారు. "డీఏపీ, పొటాష్ రేట్లు తగ్గించాలి. ప్రభుత్వ విత్తన కేంద్రాలు ఇంకా మరింత అందుబాటులోకి రావాలి" అని రైతులు కోరుతున్నారు.

*** వ్యవసాయ శాఖ చురుకుదనం**

మండల వ్యవసాయ అధికారులు పలు గ్రామాల్లో పరిశీలనలు చేస్తూ, రబీ సీజన్‌కు అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు తెలియజేస్తున్నారు. పంట వ్యాధులు, రంగు పురుగుల సమస్యలు రానీయకుండా ముందస్తుగా మందులు పిచికారీ చేయాలని సూచిస్తున్నారు. నీటి వినియోగం తగ్గిస్తూ వరి సాగు పద్ధతుల్లో మార్పులు చేపట్టాలని కూడా అవగాహన కల్పిస్తున్నారు.

*** రైతు బంధు, ధాన్యం కొనుగోలు కేంద్రాలపై చర్చ**

రైతులు ముఖ్యంగా రెండు విషయాలను ప్రస్తావిస్తున్నారు. రైతు బంధు సమయానికి అందాలి.ధాన్యం కొనుగోలు కేంద్రాలు ముందుగానే ఏర్పాటు కావాలి. "వర్షాకాలం సీజన్‌లో కొనుగోలు కేంద్రాలు ముందుగానే తెరుచుకోవడంతో పంటలు ఆరబెట్టేందుకు రైతులకు సమస్యలు తీరాయి. ఈసారి ముందుగానే ఏర్పాట్లు చేస్తే మంచిది" అని వారు కోరుతున్నారు.

**పొలాల్లో పచ్చని సందడి**

ఇప్పటికే ఎకరాల కొద్దీ వరి నారు పచ్చగా మొలకెత్తి పొలాలను అలంకరిస్తున్నాయి. గ్రామాల్లో వ్యవసాయ పనులు ప్రారంభమవడంతో రోజువారి కూలీలకు కూడా ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. మండల వ్యాప్తంగా రాబోయే రెండు వారాల్లో అన్ని గ్రామాల్లో వరి నాట్లు ప్రారంభమవుతాయని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

*** రైతుల ఆశలతో ముందుకు రబీ సీజన్**


సిరికొండ మండలంలో వరి పంట రైతుల ప్రధాన జీవనాధారం కావడంతో ఈ రబీ సీజన్ వారికి ఎంతో కీలకం. సరైన సమయంలో నీరు, ఎరువులు, మద్దతు ధర లభిస్తే మంచి దిగుబడులు రావచ్చని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సిరికొండ మండలం మొత్తం పచ్చని వరి సాగుతో మరో రబీ సీజన్‌కు సిద్ధమవుతోంది... రైతుల ఆశలు ఫలించాలనే ప్రజా జ్యోతి ఆకాంక్ష.





# ధర్పల్లి ఐకెపి భవనంలో
## ఇందిరమ్మ చీరాల పంపిణీ : ఏపీయం చిన్నయ్య

ధర్పల్లి : నవంబర్ 23( ప్రజా జ్యోతి) : రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశాల మేరకు ధర్పల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున గ్రామ మహిళ సమాఖ్య భవనంలో ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటికి వెలుగు ఇల్లాలు, ఆడది అబల కాదు సబల అని మహిళ బలపడితే సమాజమే బలపడుతుంది,అని కొనియాడారు. రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారు. ఈ చీరలు అప్పటి ప్రభుత్వం ఇచ్చినటువంటి చీరలు కాకుండా చాలా మంచివి ఖరీదైనవే ఇస్తున్నాము అని అన్నారు. మహిళాలందరూ ఈ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబ ఆర్థిక స్థితిని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీయం చిన్నయ్య, సీసీలు అరుణ, విష్ణువర్ధన్ జ్యోతి, అనురాధ, రమణ అకౌంటెంట్ లక్ష్మణ్ ధర్పల్లి మండల నాయకులు జెసిబి శ్రీనివాస్, జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాంత్యనాయక్, రమేష్, బొక్కల బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న రూరల్ ఇంచార్జ్ దినేష్ కులచారి

ఇందల్వాయి, నవంబర్ 23,(ప్రజా జ్యోతి న్యూస్): ఇందల్వాయి మండల కేంద్రంలోని సిర్నాపల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త కుందేన్ గణేష్ నూతన గృహప్రవేశంలో బిజెపి రూరల్ ఇంచార్జ్ దినేష్ కులాచారి ఆదివారం పాల్గొన్నారు. అనంతరం రుద్ర బోయిన నవీన్ వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షుడు నాయిడి రాజన్న, తన్నీరు వాసు, మహిళా మోర్చా అధ్యక్షురాలు సవిత, సందీప్ గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## నగేష్ రెడ్డిని సన్మానించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

నిజామాబాద్ రూరల్, నవంబర్ 24 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో డిసిసి అధ్యక్షులను ఎ ఐ సి సి ప్రకటించిన విషయం తెలిసిందే. నిజామాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులుగా కాట్పల్లి నగేష్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తన నివాసంలో కాట్పల్లి నగేష్ రెడ్డిని శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి, కార్యకర్తలకు అండగా ఉండాలని అన్నారు.

## చొక్కయ్యగుట్ట శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పిసిసి మహేష్ కుమార్ గౌడ్

బాల్కొండ ఆర్.సి, ప్రజా జ్యోతి, నవంబర్ 23 : నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల కేంద్రంలో చొక్కయ్యగుట్ట శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్,బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్,ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డి,ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భోదిరే



స్వామి భీంగల్ మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, చుక్కయగుట్ట ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు చొక్కాయగుట్టపై అభివృద్ధి పనులకు అన్ని విధాలుగా తనవంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కాట్పల్లి నగేష్ రెడ్డి ఎన్నిక

*** సిరికొండ మండలం నుంచి అభినందనల వెల్లువ**

*** నిజామాబాద్ రూరల్: నవంబర్, 23 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కొత్త అధ్యక్షుడిగా కాట్పల్లి నగేష్ రెడ్డి ఎన్నికవడం సందర్భంగా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. అనుభవజ్ఞుడు, క్రమశిక్షణ గల నాయకుడు, గ్రామీణ ప్రాంతాల సమస్యలపై పట్టు కలిగిన నేతగా ప్రసిద్ధి చెందిన నగేష్ రెడ్డి జిల్లా నాయకత్వ బాధ్యతలు స్వీకరించడంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది.ఈ సందర్భంగా సిరికొండ మండలం మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఆసిఫ్ ఆయనకు అభినందనలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఆసిఫ్ మాట్లాడుతూ "నగేష్ రెడ్డి స్థాయిలో పార్టీని బలోపేతం చేసే నాయకుడు. ఆయన ఎన్నికతో గ్రామాల నుంచి జిల్లా కేంద్రం వరకు కాంగ్రెస్ శక్తి మరింత పెరుగుతుంది. ముఖ్యంగా మైనార్టీలు, ఇస్లామిక్ కమ్యూనిటీ, దళిత–పేదల సమస్యలను పట్టించుకునే నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. సిరికొండ మండల అభివృద్ధికి కూడా ఇది శుభసూచకం" అని పేర్కొన్నారు.



**పార్టీలో నూతన ఉత్సాహం**

నగేష్ రెడ్డి నియామకంతో యువ నాయకత్వం, గ్రామీణ వర్గాలు, మైనార్టీ వర్గాల్లో కొత్త ఉత్సాహం వచ్చిందని కాంగ్రెస్ కార్యకర్తలు అంటున్నారు. ఆయన నాయకత్వంలో గ్రామస్థాయి కమిటీల పునర్వ్యవస్థీకరణ, బూత్ స్థాయి కార్యకర్తల బలోపేతం, పార్టీ కార్యక్రమాల విస్తరణ వేగవంతం అయ్యే అవకాశాలున్నాయని నాయకులు అభిప్రాయపడుతున్నారు.

**సిరికొండ మండలం స్పందన**

సిరికొండ మండలంలోని కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ వింగ్, యువజన విభాగం, మహిళా కాంగ్రెస్ సభ్యులు నగేష్ రెడ్డి నియామకాన్ని స్వాగతిస్తూ నాయకత్వాన్ని అభినందించారు. గతంలో అనేక కార్యక్రమాల్లో సిరికొండ మండలానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, భవిష్యత్తులో కూడా మరింత మద్దతు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

*** మండల అధ్యక్షుడు ఆసిఫ్ వ్యాఖ్యలు**

ఆసిఫ్ అన్నారు.. "పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులను గుర్తించే రోజు ఇది. నగేష్ రెడ్డి గారు అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలతో మమేకమై పనిచేసే నాయకుడు. ఆయన నాయకత్వంలో నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్‌కు బంగారు రోజులు వస్తాయని నమ్ముతున్నాం" అని తెలిపారు.

**పార్టీ శ్రేణుల్లో ఆనందం**

మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా, ప్రత్యక్షంగా సమావేశమై నగేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. రాబోయే రోజుల్లో ఆయనను జిల్లా సందర్శనలో ఘనంగా ఆహ్వానించేందుకు కూడా మండల కాంగ్రెస్ విభాగం సిద్ధమవుతోంది.జిల్లా కాంగ్రెస్‌ను నూతన దిశలో నడిపించే నేతగా కాట్పల్లి నగేష్ రెడ్డి ఎదుగుతారని సిరికొండ మండలం నమ్మకంతో ఎదురుచూస్తోంది.

# ఇందిరమ్మ చీరల పంపిణీ

బాల్కొండ ఆర్ సి, ప్రజా జ్యోతి నవంబర్ 23 : నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో గోను గోప్పుల గ్రామంలోకాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో భాగంగా మహిళల ఆర్థికాభివృద్ధి, ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి భోజ గౌడ్ బాల్కొండనియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చేపూరి చరణ్ గౌడ్ గట్టు గంగారం కొమ్ము మహేష్ వజ్జారి శంకర్ ముద్దుల శేఖర్ గుట్టు భూమేష్ పాతూరి హరీష్ తదితరులు గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని అర్హత కలిగిన మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వం



ప్రవేశపెట్టిన ప్రజాక్షేమ పథకాలు ఒక్కో కుటుంబానికి బలాన్నిస్తాయని, పేద కుటుంబాల పండుగ సంతోషంలో భాగం కావడమే లక్ష్యమని పేర్కొన్నారు. మహిళల పాత్ర సమాజ నిర్మాణంలో కీలకమని, అటువంటి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూనే ఉంటుందని తెలిపారు. గ్రామ మహిళలు ఇందిరమ్మ చీరలు అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. పండుగల సమయంలో కుటుంబ ఖర్చులకు ఇది తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో అధికారులు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు. స్థానిక ప్రజలు, మహిళా సంఘాలు చీరల పంపిణీని అభినందించాయి.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం

బాల్కొండ ఆర్.సి, ప్రజా జ్యోతి, నవంబర్ 23 : నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేగులపల్లి భూపతిరెడ్డి ఆదేశాల మేరకు జక్రాన్ పల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళల సంఘాలకి చీరలు పంపిణీ చేయడం జరిగింది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలను ముందుకు వెళ్లడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి మాజీ సర్పంచ్



జక్కం బాలకృష్ణ నిజామాబాద్ రూరల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ సొప్పరి వినోద్ మాజీ ఎంపిటీసీ రూపాల గంగా రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు ఎస్సీ సెల్ అధ్యక్షులు గన్న లక్ష్మణ్ మైనార్టీ అధ్యక్షులు సైకిల్ టెక్స్ అక్బర్ జలం గాంధీ జితేందర్ నాయక్ గన్న సూరి మాదవేరి శంకర్ మహిళా సంఘ వివోలు జక్రాన్ పల్లి మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ నట్ట తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ మహిళ శక్తి చీరలు పంపిణి

* **చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్**



రెంజల్ మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలం లో గల అన్ని గ్రామములలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరమ్మ మహిళల శక్తి చీరల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ మాట్లాడుతు ఇంటికి వెలుగు ఇల్లాలు, ఆడది అభల కాదు సభల అని మహిళ బలపడితే సమాజమే బలపడుతుంది,అని కొనియాడారు. రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారు. అని అన్నారు.ఈ చీరలు గత ప్రభుత్వం ఇచ్చినటువంటి చీరలు కాకుండా చాలా నాణ్యత తో కూడుకున్నవని అన్నారు. మహిళాలందరూ ఈ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబ ఆర్థిక స్థితిని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం మోహన్, ఐకేపీ సిబ్బంది, మండల నాయకులు జావిదోద్దిన్,మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జుల సాయ రెడ్డి, సురేందర్ గౌడ్, బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తి యాదవ్, గంగా కృష్ణ, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎం ఎల్ రాజు, నర్సన్న, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అబ్బోల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ కలీం బేగ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మీర్జా అవేజ్ బిగ్, ఓడ్డెక్కల మోహన్, మహిళలు తదితరులు ఉన్నారు..



## ఇందిరమ్మ చీరల పంపిణీ

బాల్కొండ ఆర్ సి, ప్రజా జ్యోతి నవంబర్ 23, నిజామాబాద్ జిల్లా : వేల్పూర్ మండలం: రమన్న పేట గ్రామంలోకాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో భాగంగా మహిళల ఆర్థికాభివృద్ధి, ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఐజేపి మహిళా సంఘాలు కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇన్చార్జ్ మోహన్ రెడ్డి శోభన్ రెడ్డి తదితరులు గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని అర్హత కలిగిన మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాక్షేమ పథకాలు ఒక్కో కుటుంబానికి బలాన్నిస్తాయని, పేద కుటుంబాల పండుగ సంతోషంలో భాగం కావడమే లక్ష్యమని పేర్కొన్నారు. మహిళల పాత్ర సమాజ నిర్మాణంలో కీలకమని, అటువంటి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూనే ఉంటుందని తెలిపారు. గ్రామ మహిళలు ఇందిరమ్మ చీరలు అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. పండుగల సమయంలో కుటుంబ ఖర్చులకు ఇది తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో అధికారులు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు. స్థానిక ప్రజలు, మహిళా సంఘాలు చీరల పంపిణీని అభినందించాయి.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



బాల్కొండ ఆర్ సి, ప్రజా జ్యోతి, నవంబర్ 23 : నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో పురానిపేట గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో భాగంగా మహిళల ఆర్థికాభివృద్ధి, ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరాం అనుసాగర్ డీ సురేష్ తోట శివశ్రాంతి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట గణేష్ మాజీ సర్పంచ్ తోట శంకర్ గాంధీ తదితరులు గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని అర్హత కలిగిన మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాక్షేమ పథకాలు ఒక్కో కుటుంబానికి బలాన్నిస్తాయని, పేద కుటుంబాల పండుగ సంతోషంలో భాగం కావడమే లక్ష్యమని పేర్కొన్నారు. మహిళల పాత్ర సమాజ నిర్మాణంలో కీలకమని, అటువంటి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూనే ఉంటుందని తెలిపారు. గ్రామ మహిళలు ఇందిరమ్మ చీరలు అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. పండుగల సమయంలో కుటుంబ ఖర్చులకు ఇది తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో అధికారులు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు. స్థానిక ప్రజలు, మహిళా సంఘాలు చీరల పంపిణీని అభినందించాయి.



## బోనస్‌తో రైతుల సంబరాలు

ఎడపల్లి నవంబర్ 23 (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో రైతులు టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని కాంగ్రెస్ నాయకుడు నీరడి రవి కుమార్ తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో వరి విక్రయించిన రైతుల బ్యాంక్ ఖాతాల్లో బోనస్ జమ అవుతుండటంతో గ్రామాల్లో ఉత్సాహం నెలకొంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తామని నాయకులు నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయన్న, కాంగ్రెస్ నాయకులు చిట్టిబాబు, సుంకరి సుదర్శన్, గంగారాం, కట్టా సాయిలు, జక్కు రాజ్‌కుమార్, గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ప్రారంభం



భిక్కనూరు నవంబర్ 23 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు జంగంపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సార్గు నరేష్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. నిజంగా మహిళల సంతోషంగా ఉండాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి సంఘాలను బలోపేతం చేయాలని, ప్రజా ప్రభుత్వం ఏర్పడడం మొదటి రోజు నుండి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు.మహిళా అభ్యుదయంతోటే దేశ అభివృద్ధి అని నమ్మిన నాయకుడు రేవంత్ అని అన్నాడు. ఈ కార్యక్రమంలో పి ఏ పి ఎస్ చైర్మన్ గుండ్లే సిద్ధరాములు,బికనూర్ మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ మమత,మహిళా సమైక్య ఐకెపి స్వాతి,మండల జనరల్ సెక్రెటరీ ప్రకాష్ గౌడ్, ఉపాధ్యక్షుడు సత్యం, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నరసింహులు, మాజీ సర్పంచ్ నరసింహ యాదవ్, మాజీ ఎంపిటిసి సభ్యురాలు బాలనరసవ్వ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నిర్మలా, లావణ్య,గ్రామపంచాయతీ కార్యదర్శి బాబు, యూత్ అధ్యక్షుడు బాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## గ్రోమోర్ ఫర్టిలైజర్ దుకాణం ప్రారంభం

రామారెడ్డి నవంబర్ 23 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రంలో ఆదివారం కోరమండల్ గ్రోమోర్ నూతన బ్రాంచ్ ను ప్రారంభించడం జరిగినది. రైతులకు అందుబాటులో అన్ని రకాల మందులు ఎరువులు ఉంటాయని ఉమ్మడి జిల్లా మేనేజర్ రాజేందర్ తెలిపారు. గ్రోమోర్ సెంటర్ ను రైతులందరూ సద్వినియోగపర్చుకోవాలని కోరడం జరిగింది.



## గ్రామాల్లో జోరుగా చీరలు పంపిణీ

బిక్కనూరు, నవంబర్ 23 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో మహిళా సమైక్య ఏపీఎం సాయిలు ఆధ్వర్యంలో, కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలకు బొట్టు పెట్టి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చీరల నాణ్యత బాగుందని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీసీ శ్రీనివాస్, సిఏలు సునంద, పల్లవి మౌనిక మరియు గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు. అదేవిధంగా కంచర్ల గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద కాంగ్రెస్ నాయకులు మహిళా సంఘాల ద్వారా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

## కాశీ విశ్వనాథ శివలింగం ప్రతిష్టాపన

కామారెడ్డి రూరల్, నవంబర్ 23 ప్రజా జ్యోతి : కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో గల పురాతనమైన భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం కాశీ విశ్వనాథ శివలింగం ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో వేద పండితులు అయిన బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో కాశీ విశ్వనాథ శివలింగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు అనంతరం శివలింగానికి పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఆంజనేయస్వామి శివలింగాన్ని



దర్శించుకుని మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు ఈ కార్యక్రమంలో జగదీష్ గుప్త ఓరం ప్రకాష్ కుటుంబ సభ్యులు దేవేందర్ చారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

బీబీపేట మండల్, ప్రజా జ్యోతి, నవంబర్ 23 : బీబీపేట మండల కేంద్రంలో ఆదివారం మహిళా శక్తి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ చేతుల మీదుగా అర్హులైన మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక సామాజిక ప్రగతి రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం గ్రామస్తులు సంతోషాన్ని నింపింది అని తెలిపారు. గ్రామ మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం పట్ల స్థానిక మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు ఆడబిడ్డల పేరుతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని తెలిపారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ ఆర్ ఐ రాము గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్ కుమార్, ఏటీఎం చామంతి శ్రీనివాస్, సీసీలు, వివో ఏలు, బిబిపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్ సీనియర్ నాయకులు భూమా గౌడ్ చందుపట్ల శ్రీహరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు సలీం, అరుణ్ శర్మ, తోట నరసింహులు మరియు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## మహేశ్వరి ఆయిల్ మిల్ సంస్థ కారణంగా

# రోడ్డున పడ్డ ప్రభాకర్ కుటుంబం

బిక్కనూరు మండలం, నవంబర్ 23, ప్రజా జ్యోతి : కామారెడ్డి జిల్లా బిక్కనూర్ నివాసి అయిన ప్రభాకర్ మహేశ్వరి ఆయిల్ మిల్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు అతను ఆ కంపెనీలో సూపర్వైజర్ గా పని చేస్తున్నాడు అతని ఆరోగ్య పరిస్థితి కారణంగా అతను మెడికల్లు సాంక్షన్ చేపించుకొని లీవ్ తీసుకున్నాడు మళ్ళీ జాబ్ కు వస్తానంటే మీరు అవసరం లేదు జాబ్ కు వద్దు అని మహేశ్వరి సంస్థ వారు చెప్పారు ఇప్పుడు అతని పరిస్థితి రోడ్డున పడ్డ పరిస్థితి అయింది. మెడికల్ సెలవుల తరువాత ఉద్యోగం కోల్పోయిన ప్రభాకర్ మహేశ్వరి ఆయిల్ మిల్ తీరుపై స్థానికుల తీవ్ర ఆగ్రహం కుటుంబంతో కలిసి రోడ్డుపైకి వచ్చిన పరిస్థితి కామారెడ్డి జిల్లా – బీబీపేట్ కామారెడ్డి జిల్లా బీబీపేట్ కు చెందిన ప్రభాకర్ అనే వ్యక్తి గత ఎన్నేళ్లుగా స్థానికంగా పేరున్న మహేశ్వరి ఆయిల్ మిల్ లో సూపర్వైజర్ పదవిలో విధులు నిర్వహిస్తూ వచ్చాడు. సంస్థ స్థాపన కాలం నుంచి తన సేవలను నిబద్ధతతో అందించిన ప్రభాకర్ ఆరోగ్య సమస్యల కారణంగా ఇటీవల కొంతకాలం మెడికల్ సెలవులు తీసుకోవాల్సి వచ్చింది. చికిత్స పూర్తయ్యాక తిరిగి విధుల్లో చేరేందుకు ప్రయత్నించగా, ఆయనకు ఊహించని దెబ్బ తగిలింది. ఇక మీకు ఉద్యోగం లేదు" అని సంస్థ స్పష్టమైన నిరాకరణ? ప్రభాకర్ తిరిగి పనిచేయడానికి సంస్థ నిర్వహణను సంప్రదించగా, "మీ సేవలు ఇకపై అవసరం లేదు" అంటూ నేరుగా ఉద్యోగం నిరాకరించినట్లు సమాచారం. అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో ఇలాంటి





నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రభాకర్ తీవ్రంగా కుంగిపోయాడు. ఆరోగ్యం కోసం దూరప్రాంతాల్లో ఖరీదైన చికిత్స పొందిన ప్రభాకర్, అప్పటికే కుటుంబంతో కలిసి ఆర్థికంగా కుదేలైన పరిస్థితిలో ఉన్నాడు. ఉద్యోగం ఒక్కసారిగా పోవడంతో ఆయన కుటుంబం పూర్తిగా దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. కుటుంబం నడవడమే కష్టమై... రోడ్డుపై పడిన ప్రభాకర్ జీవితందీర్ఘకాలం పని చేసిన సంస్థ నుండి ఇలాంటి ప్రవర్తన ఎదురవడంతో ప్రభాకర్ కుటుంబం నిత్యావసరాలు తీర్చుకోవడంలోనే ఇబ్బందులు ఎదుర్కొంటోంది. వైద్య ఖర్చులు, పిల్లల చదువు, నెలవారి అవసరాలు అన్నీ ఒకేసారి భారమై, జీవితం రోడ్డుపై పడినట్లు ఆయన కుటుంబ సభ్యులు వేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల స్పందన – "ఇది తీవ్ర అన్యాయం... వెంటనే విచారణ జరగాలి" ఈ ఘటనపై బీబీపేట్ గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నేళ్లుగా విశ్వసనీయంగా పనిచేసిన ఉద్యోగిని కేవలం అనారోగ్యం కారణంగా తొలగించడం మానవతా విరుద్ధం అని ప్రజలు మండిపడుతున్నారు. చాలామంది ఈ వ్యవహారంపై లేబర్ డిపార్ట్మెంట్ విచారణ జరపాలి ప్రభాకర్‌కు తిరిగి ఉద్యోగం కల్పించాలి తక్షణ ఆర్థిక సహాయం అందించాలి అంటూ డిమాండ్ చేస్తున్నారు. ప్రభాకర్: "నా తప్పు ఏమిటి? ఆరోగ్యంగా పనిచేయాలనుకున్నా... రోడ్డుపైకి తోసేశారు" ప్రభాకర్ తన వేదనను వ్యక్తం చేస్తూ, "ఏళ్ల తరబడి పనిచేశాను. కంపెనీ కోసం నా ఆరోగ్యాన్నే పణంగా పెట్టాను. ఇప్పుడు కేవలం మెడికల్ తీసుకున్నానని బయటకు పంపేశారు. నా కుటుంబం ఏం చేయాలి?" అంటూ కన్నీళ్లు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ అన్యాయంపై అధికారుల దృష్టి పడుతుందా? ప్రభాకర్‌కు న్యాయం లభిస్తుందా? గ్రామస్థులు, కార్మిక సంఘాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.



# గుర్జాల్ తాండలో హనుమాన్ ఆలయ నిర్మాణాన్ని సందర్శించిన బీజేపీ నాయకులు పైడి ఎల్లారెడ్డి

గాంధారి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని గుర్జాల్ తాండలో గ్రామ ప్రజల ఆహ్వానంపై ఆదివారం బీజేపీ నాయకులు పైడి ఎల్లారెడ్డి నిర్మాణంలో ఉన్న హనుమాన్ మందిర్‌ను సందర్శించారు. ఆలయ నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకుని, గ్రామ భక్తులతో మాట్లాడారు.తరువాత గ్రామ పెద్దలు పైడి ఎల్లారెడ్డిని ఘనంగా సన్మానించారు. షాలువ తో గ్రామ నాయకులు ఆయనకు సత్కారం అందించారు.ఈ కార్యక్రమంలో లాభానా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్, మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్, గోతి సాయిమాల్, పెల్య సాయిమాల్, బస్సి ఉదల్ సింగ్, భగత్ బీర్మల్ తదితర గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.






# మాస్టర్ అథ్లెటిక్స్ రన్నింగ్ పోటీ విజేతలు

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 22. (ప్రజాజ్యోతి) : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో కామారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 10 కిలోమీటర్ల పరుగు పందెంలో 4550 వయసు కేటగిరీలో గెరిగంటి లక్ష్మీనారాయణ కామారెడ్డి అర్బన్ 10 కిలోమీటర్ల దూరాన్ని 46 నిమిషాల్లో పూర్తి చేసి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అలాగే 10 కిలోమీటర్ల దూరాన్ని 48 నిమిషాల్లో కంప్లీట్ చేసి 2వ స్థానంలో దండబోయిన నరేందర్ రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్మీఉద్యోగి మోడల్ సాదించారు.10 కిలోమీటర్ల దూరాన్ని 48 నిమిషాల్లో పూర్తి చేసి 35 40 వయసు కేటగిరీల్లో దర్మగోని రంజీత్ గౌడ్ చిన్న మల్లారెడ్డి కానిస్టేబుల్ ఉద్యోగి ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మోడల్ సాదించారు.

# పీసీఓఎస్ ఉన్నా.. బరువు అదుపులో ఇలా!

**పీసీఓఎస్.. ఒకసారి వచ్చిందంటే దీర్ఘకాలం పాటు వేధించే ఈ సమస్య.. ఎన్నో అనారోగ్యాల్ని వెంటబెట్టుకొస్తుంది. శరీరంలో హార్మోన్ల అసమతుల్యత తలెత్తి బరువు పెరగడం కూడా ఇందులో ఒకటి. అయితే పీసీఓఎస్‌తో బాధపడుతున్న వారిలో కొందరు ఇలా పెరిగిన బరువును తగ్గించుకోలేమన్న భావనలో ఉంటారు. నిజానికి ఇది పూర్తిగా అపోహేనని, పీసీఓఎస్ ఉన్నా.. చక్కటి ఆహార నియమాలు, జీవనశైలి మార్పులతో బరువు తగ్గచ్చని నిపుణులు చెబుతున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి..**



ఇన్సులిన్ హార్మోన్ మన శరీరంలో కొవ్వు నిల్వలు పేరుకుపోయి బరువు పెరిగేలా చేస్తుంది. పీసీఓఎస్ ఉన్న వారిలో ఈ హార్మోన్ నియంత్రణలో ఉండదు. తద్వారా పెరిగే గ్లూకోజ్ స్థాయులకు శరీరం సరిగ్గా స్పందించదు. ఇది జీవక్రియల పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపడంతో క్రమంగా బరువు పెరుగుతాం. అయితే రోజువారీ ఆహారంలో భాగంగా కొన్ని మార్పులు చేర్పులు చేసుకోవడం వల్ల ఇలా పెరిగిన బరువును తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.

## పులియబెట్టిన పదార్థాలు

పొట్టలో ఉండే మంచి బ్యాక్టీరియా జీవక్రియల పనితీరును మెరుగుపరిచి తద్వారా బరువు అదుపులో ఉంచేందుకు సహకరిస్తుంది. అయితే ఇది పీసీఓఎస్ లేని వారి కంటే ఉన్న వారిలో తక్కువగా ఉంటుందని ఓ అధ్యయనంలో తేలింది. ఫలితంగానే పీసీఓఎస్ ఉన్నవారు బరువు పెరుగుతారంటున్నారు నిపుణులు. అందుకే పొట్టలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేసుకోవాలంటే పులియబెట్టిన ఆహార



పదార్థాలు తీసుకోవడం మంచిదంటున్నారు. ఈ క్రమంలో పెరుగు, ఇడ్లీ, దోసె.. వంటివి మేలు చేస్తాయంటున్నారు.

## ఫైబర్ ఎక్కువగా..!

ఫైబర్ అధికంగా ఉండే పదార్థాల్ని తీసుకోవడం వల్ల ఎక్కువసేపు ఆకలేయకుండా జాగ్రత్తపడచ్చు. ఫలితంగా బరువు తగ్గే అవకాశం ఉంటుందంటున్నారు. అందుకే ఫైబర్ అధికంగా ఉండే బీన్స్, బెర్రీస్, అవకాడో, బ్రకలీ, తృణధాన్యాలు, యాపిల్స్, ఎండు ఫలాలు.. వంటివి తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## కొవ్వులూ మంచివేనట!

కొవ్వులంటేనే బరువు పెరిగిపోతామన్న భావన చాలామందిలో ఉంటుంది. అయితే ఇవే కొవ్వులు బరువు తగ్గించడంలోనూ సహకరిస్తాయంటున్నారు నిపుణులు. అది కూడా మంచి కొవ్వులు మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. అవకాడో, ఆలివ్ నూనె, కొబ్బరి నూనె, నట్స్.. వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. తద్వారా ఆకలేయదు. బరువు తగ్గడానికి ఇదీ ఓ మార్గమే. అయితే వీటిని మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

## ఇవి కూడా!

* గుడ్లు, నట్స్, పాలు, పాల పదార్థాలు, మాంసం, చేపలు.. వంటి ప్రొటీన్లు అధికంగా ఉండే పదార్థాల్ని రోజూ తీసుకోవడం వల్ల ఎక్కువ సమయం ఆకలేయకుండా జాగ్రత్తపడచ్చు. తద్వారా క్రమంగా బరువు తగ్గచ్చు.
* వ్యాయామం.. అందులోనూ బరువులెత్తే వర్కవుట్లు వారానికి మూడు రోజుల పాటు క్రమంగా చేయడం వల్ల బరువు తగ్గడంతో పాటు నడుం చుట్టూ పేరుకుపోయిన కొవ్వులు కూడా కరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.

వీటితో పాటు 68 గంటల పాటు సుఖ నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా ధ్యానం.. వంటివీ పీసీఓఎస్ ఉన్న మహిళల్లో బరువు తగ్గించడానికి దోహదం చేస్తాయి. అలాగే మరీ అత్యవసరమైతే నిపుణుల సలహా మేరకు ఆయా సప్లిమెంట్లు తీసుకుని కూడా బరువును అదుపులోకి తెచ్చుకోవచ్చు.